క్లుప్తంగా

మంత్రి తుమ్మల పరామర్శ



నివాళులర్పిస్తున్న మంత్రి నాగేశ్వరరావు

ఖమ్మంఅర్బన్: నగరంలోని పలు డివిజన్‌లో ఇటీవల మృతిచెందిన గుడవర్తి రామారావు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సర్దార్‌ల కుటుంబాలను ఆదివారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన గిడ్డంగి కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, సొసైటీ అధ్యక్షులు రావూరి సైదబాబు, తుపాకుల యలగొండ స్వామి, సీతయ్య ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



ఫోన్ అందజేస్తున్న సీఐ

ఖమ్మం అర్బన్: పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులు గుర్తించి తిరిగి బాధితుడికి ఆదివారం ఖమ్మంఅర్బన్ సీఐ భానుప్రకాష్ అందజేశారు. నగరంలోని మామిళ్లగూడెం నివాసి ఎండీ. ఖాజా తన ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకోగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు గుర్తించి తిరిగి అప్పగించారు.

ఆర్థికసాయం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జూబ్లీపురకు చెందిన మాదాసు సాయి ఆదివారం మృతి చెందగా అతని మృతదేహానికి కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000 ఆర్థికసాయం అందించారు. డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, నాయకులు కన్నం రమేష్, పగిళ్ల బుచ్చిబాబు, ఎమ్మే రాంబాబు, వేముల విజయ్, ఎమ్మే రామకృష్ణ, సుధాగాని నరేష్, మోటె జగదీష్, బచ్చు సాయి కుమార్, దొడ్డి మధు, నజీర్ పాల్గొన్నారు.

అన్నదాన మండపానికి భూమిపూజ



ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ముస్తాఫానగర్‌లో శ్రీ దివ్య మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం కోసం నిర్మిస్తున్న మండపానికి ఆదివారం పాకతిల్లం నారాయణన్ నంబూద్రి గురుస్వామి భూమిపూజ చేశారు. ఈ మేరకు అయ్యప్ప మాలధారుల కోసం ఈ నెల 22 నుంచి డిసెంబర్ 2 వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ట్రస్టు చైర్మన్ చిర్ర రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడపు మనోహర్, అయ్యప్ప దేవస్థానం చైర్మన్ చిల్లంచర్ల రాధాకృష్ణ, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఓజీ
వినోద	కాంతార
సాయిరాం	ఓజీ
ఆదిత్య	కాంతార, మిరాయ్
శ్రీనివాస	ఇడ్లీకొట్టు, మిరాయ్

\- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	56		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	46	తోటకూర	4
దొండ	50		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	86		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	30		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		40
చామగడ్డ	32	పుదీన	1
క్యారెట్	86		20
బీట్‌రూట్	46	-ఖమ్మం వ్యవసాయం	

రౌడీషీటర్ల హల్‌చల్..



- తెరవెనుక ఉంటూ సెటిల్‌మెంట్లు
- ఇన్నాళ్లు అజ్ఞాతంలో ఉన్నా ఇటీవల మళ్లీ కదలికలు
- పోలీస్ శాఖ నిఘా లోపంపై విమర్శలు

ఖమ్మంక్రైం: దినాదినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో అసాంఘికశక్తుల కదలికలు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. కొంతకాలంగా నగరంలో జరుగుతున్న పంచాయితీలు, ఘర్షణలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొన్నాళ్ల పాటు గొడవలు లేని నగరంలో ఇటీవల అలాంటి ఘటనలు చోటు చేసుకుంటుండడంతో పాత రౌడీషీటర్లు మళ్లీ తమ ప్రతాపం చూపిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. పోలీసు శాఖ నిఘా కొరవడడం ఇందుకు నిదర్శనమనే విమర్శలు వస్తున్నాయి.

భూ సెటిల్‌మెంట్లు...

నగరంలో కొంతకాలంగా రౌడీషీటర్ల కదలికలు ఎక్కువయ్యాయని చెప్పొచ్చు. రాజకీయ నాయకుల అండదండలతో వారు చిల్లర పంచాయితీల నుంచి భూసెటిల్‌మెంట్లు సైతం చేస్తున్నారు. ఫలానా పార్టీ నాయకులు తమ వెనుక ఉన్నారని తాము ఎంత చెబితే అంతే అని పోలీసులు సైతం ఏం చేయలేరని సెటిల్‌మెంట్లలో తమ మాట వినని వారిని సైతం భయంతో లొంగదీస్తున్నట్లు సమాచారం.

ఇతర ప్రాంతాల నుంచి సైతం....

ఖమ్మంలో సెటిల్‌మెంట్లకు ఇతర జిల్లాల నుంచి సైతం రౌడీషీటర్లు, సస్పెక్టర్స్, ఇతర అసాంఘిక శక్తులు వచ్చి బార్‌లు దాబాలు, కేఫ్‌ల్లో గంటల తరబడి కూర్చొని సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఒక పక్షం వైపు లోకల్ అసాంఘిక శక్తులు ఉండగా, ఇంకోవైపు ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు ఉంటూ పార్టీలను కూర్చొపెట్టి సెటిల్‌మెంట్లు చేస్తున్నారు. ఇరుపక్షాల రౌడీషీటర్లు సిండికేట్‌గా మారి పార్టీల వద్ద రూ.లక్షల్లో గుంజుతున్నట్లు సమాచారం.

కొరవడిన పోలీస్ నిఘా

ఖమ్మంలో అసాంఘిక శక్తుల కదలికలు ఎక్కువవుతున్నా పోలీసులు నిఘా కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని పోలీస్‌స్టేషన్లలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్‌తోపాటు వారికి సరైన హెచ్చరికలు సైతం ఇవ్వటం లేదని విమర్శలు వినపడుతున్నాయి. అయితే రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులను స్టేషన్‌కు తీసుకొచ్చి వార్నింగ్ ఇచ్చేలోపే రాజకీయ నాయకులు ఫోన్లు చేసి పెద్ద నాయకుల పేరు చెప్పి ఒత్తిడి చేస్తున్నారని, మరికొంతమంది నేరుగా స్టేషన్‌కు వచ్చి వారిని విడిపించే దాకా ఒత్తిడి తెచ్చి తీసుకెళ్తున్నారని, కొంతమంది వారి పనిని చేయనియటం లేదని పలువురు పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ఖమ్మంలో ఘర్షణలతో దారుణంగా తయారయిందని వెంటనే పోలీసులు అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మళ్లీ కదలికలు..

గతంలో పాత రౌడీషీటర్లు కొంతమంది పోలీసుల భయంతో అజ్ఞాతంలోకి వెళ్లారు. అలాంటివారి కదలికలు ప్రారంభించారని తెలుస్తోంది. రాజకీయ నాయకుల అండదండలతో వారు బ్యాచ్‌లను వెంటేసుకొని తిరుగుతూ మరల తమ కదలికలు తెలిసేలా కొన్ని సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు సమాచారం. దసరా పండుగ రోజున ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధి శ్రీనగర్ కాలనీలో ఓ మాజీ రౌడీషీటర్, ఇద్దరు రౌడీషీటర్ల మధ్య జరిగిన ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ప్రశాంతంగా ఉండే ఆ కాలనీలో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఆ ప్రాంతంలో గ్యాంగ్‌వార్ జరుగుతోందనే పుకార్లతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి సైతం భయపడిపోయారు. పోలీస్‌స్టేషన్‌కు కొద్దిదూరంలోనే ఉన్న కాలనీలోనే ఈ ఘటన జరగడం గమనార్హం. ఇటీవల వైఎస్సార్ నగర్‌కు చెందిన ఓ రౌడీ గ్యాంగ్ నడిరోడ్డుపై గంజాయి సేవించి హల్‌చల్ చేసి ఒకరిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడమే కాక హత్య చేసిన ఘటన సంచలనం రేకెత్తించిన విషయం విదితమే.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం



నగరంలో ప్రజల శాంతిభద్రతలకు నష్టం కలిగించే అసాంఘికశక్తులపై ఉక్కు పాదం మోపుతాం. ఘర్షణలు గొడవలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించాలి. ఖమ్మం నగరంలో శాంతిభద్రతలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం.

\- రమణమూర్తి, నగర ఏసీపీ

యువతలో 'స్థానిక' ఉత్సాహం

- ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువ నాయకుల ఆసక్తి
- సీనియర్లకు తలనొప్పిగా మారిన వైనం

నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల సంకేతాలు రావటంతో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు యువత ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేశామని ఈ ఎన్నికలలో అవకాశం కల్పించాలని నాయకులను ఆశ్రయిస్తున్నారు. అదేవిధంగా ముందుగానే యువకుల మద్దతు కూడగట్టేందుకు విందుల పేరిట పల్లెలో సందడి వాతావరణం సృష్టిస్తున్నారు. దీంతో బెల్ట్‌షాపులు, రెస్టారెంట్లు వద్ద ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఎక్కువ మంది పోటీ చేయాలనే ఉత్సాహంగా ఉండటంతో పార్టీల నాయకులకు తలనొప్పిగా మారనుంది. సీనియర్లు, యువ నాయకుల మధ్య సమన్వయం చేయటం నాయకులకు సవాల్‌గా మారనుంది. అవకాశం రాకున్నా పటుచోట్ల యువకులు స్వతంత్ర అభ్యర్థులుగా దిగాలనే ఆలోచనలో ఉన్నారని, ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

సర్వేలతో హడావుడి

మండల స్థాయిలో ఉన్న ప్రధాన నాయకుల గ్రామాల్లో రిజర్వేషన్ అనుకూలంగా రాకపోవటంతో నాయకులు వెనకడుగు వేయాల్సి వచ్చింది. దీంతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన యువత పోటీకి సై అంటున్నారు. దీంతో ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో యువత పోటీలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. కాగా కాంగ్రెస్ ఇప్పటికే అన్ని గ్రామాలలో ప్రత్యేక పరిశీలకుల ద్వారా సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను ఖరారు చేసేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. బీఆర్‌ఎస్ మిత్ర పక్షాల తో కలిసి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు గ్రామాల వారీగా పార్టీల నాయకులతో చర్చిస్తున్నారు. మొత్తం మీద స్థానిక సందడిలో యువత ఉత్సాహం కనబరుస్తున్నారు.

సర్వేలతో హడావుడి

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండటంతో గ్రామాల్లో రాజకీయ సందడి మెదలైనప్పటి నుంచి గ్రామాల్లో సర్వేమియాలు తిరుగుతున్నారు. మాజీల వద్దకు వెళ్లి సర్వే చేయించామని ఈ సారీ కూడా వారిదే అంటూ సందడి చేస్తున్నారు. ఫలానా వార్డులో కొంత మంది నాయకులను మచ్చిక చేసుకోవాలని ఉచిత సలహాలు అందిస్తున్నారు. దీంతో ఆశావహులు విందు పార్టీలు ఏర్పాటు చేస్తూ ప్రసన్నం చేసుకుంటున్నారు.

పోటా పోటీగా దరఖాస్తులు



అభిప్రాయ సేకరణలో నాయకులు

నేలకొండపల్లి మేజర్ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ తీవ్రంగా ఉంది. కాంగ్రెస్ స్థానిక కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పంచాయతీ బీసీ మహిళకు కేటాయించటంతో మొత్తం ఏడుగురు బరిలో ఉంటున్నట్లు పేర్లు నమోదు చేయించారు. మూడు ఎంపీటీసీలకు గాను ఎంపీటీసీ-1(బీసీ మహిళ)కు ఐదుగురు, ఎంపీటీసీ-2 (బీసీ జనరల్)కు 10 మంది, ఎంపీటీసీ-3 (జనరల్)కు ఐదుగురు దరఖాస్తులు అందించారు. ఇక పంచాయతీలోని 14 వార్డులకు గాను ప్రతీ వార్డుకు ఐదుగురు చొప్పున దరఖాస్తులు అందించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, గూడవల్లి రాంబ్రహ్మం, జెర్రిపోతుల అంజిని, గుండా బ్రహ్మం, చెరుకూరి వీరభద్రం, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, చిలకల సీతారావమ్మ, మల్లయ్య, అనంతు సత్యనారాయణ, మోర మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి



డ్రెయినేజీని పరిశీలిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం మామిళ్లగూడెం పోస్టాఫీస్ వద్ద వున్న మెయిన్ కాల్వకు ఇరువైపులా వెంటనే డ్రెయినేజీ నిర్మించాలని, నగర ప్రజల సమస్యలపై కమిషనర్, మేయర్ దృష్టిసారించాలని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సీపీఎం ఖమ్మం టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్టాఫీస్ వద్ద వున్న ఈ కాల్వ అతి ప్రధానమైందని, కానీ ముఖ్యమైన ఈ కాల్వకు ఇరువైపులా డ్రెయినేజీ వాల్ లేకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు ఈ ప్రాంతం జలమయం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులు పలుసార్లు వినతులు ఇచ్చినా అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే పాత బిల్డింగ్‌ల్లో అసాంఘిక కార్యకలాపాలు నడుస్తున్నాయన్నారు. పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు భుక్యా ఉపేంద్ర, మచ్చా సూర్యం, వెంకన్న బాబు, పి.వాసు, యాట రాజేష్, నాగేశ్వరరావు, హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, షఫీ, నాగరాజు, రమేష్ ఉన్నారు.

ఈదయ్య సేవలు మరువలేనివి



ఈదయ్య దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: బీసీ వసతిగృహ సంక్షేమ అధికారిగా, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా మందుల ఈదయ్య విధులు నిర్వర్తించి విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనవని టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మందుల ఈదయ్య పదవీ విరమణ అభినందన సన్మాన వేడుక వసతిగృహ సంక్షేమ అధికారుల ఫోరం కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఈదయ్య దంపతులను ఘనంగ సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, విశ్రాంత ఎస్సీడీడీ కస్తాల సత్యనారాయణ, టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, టీఎన్జీవోస్ ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు నరసయ్య, గ్రేసమ్మ, ఏవో చంద్రశేఖర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి వెంకటరమణ, మాజీ అధ్యక్షులు కోటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకూ అవకాశం కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకూ అవకాశం కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, టీడీపీ నాయకులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీడీజేఏసీ చైర్మన్ పీవీ.చలమయ్య మాట్లాడుతూ.. ప్రతీ పంచాయతీలో ఒక వార్డును ఏకగ్రీవంగా దివ్యాంగులకు ఇవ్వాలని, సంఘం తరుపున నామినేషన్ వేసిన చోట ఏ పార్టీ అభ్యర్థిని బరిలోకి దింపొద్దని కోరారు. నాచేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా సుజాతను సంఘం నుంచి బరిలో నిలుపుతున్నట్లు ప్రకటించారు. నాయకులు భాస్కర్‌రావు, రామకృష్ణ, డేగల వేణు, నాగేశ్వరరావు, గురవయ్య, రామారావు, గురవయ్య, నాగలక్ష్మి, చందర్‌రావు, ఎడవల్లి శ్రీను, తిరపమ్మ, రమణయ్య, సుజాత, రవి పాల్గొన్నారు.

కత్తితో దాడి

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 11వ డివిజన్ మైసమ్మగుడి సమీపాన ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేయగా ఖమ్మం అర్బన్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. ఇందిరానగర్‌కు చెందిన సైదులుపై అదే కాలనీకి చెందిన శివ పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని శనివారం రాత్రి కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో గాయపడిన సైదులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ భానుప్రకాశ్ తెలిపారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



కోలాటం ఆడుతున్న మహిళలు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరం 14వ డివిజన్ కొత్తగూడెంలో దుర్గామాత శోభాయాత్ర ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా డప్పుచప్పులు, కోలాటాల నడుమ అమ్మవారిని ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పగడాల మల్లేశ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, బుడిగ వెంకన్న, చాగంటి వెంకట నరసయ్య, మాకన బోయిన నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, గొడుగు రాము, పర్వత సైదులు, చింతకాయల హనుమంతరావు, పగడాల శ్రీను, నాగయ్య, రామ్మూర్తి, నవీన్, లింగనబోయిన బాబు, నాగమణి, చింతకాయల పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



పూజ చేస్తున్న మాలధారులు, భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని సారధినగర్‌లో అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతుల్లో పంచామృతాలతో అభిషేకాలు, పూజలు చేశారు. మాలధారులు భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అర్వపల్లి అశోక్, పసుమర్తి రంగారావు, కొమ్మరాజు పవన్, రాయపూడి రాజు, జీఎల్ఎన్ మూర్తి, ఎం రంగారావు, లక్ష్మయ్య, గొలుసుల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై ఆగని వివక్ష



మాట్లాడుతున్న భారతి

ఖమ్మంరూరల్: స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల అవుతున్నా మహిళలపై ఇప్పటికీ వివిధ రూపాల్లో వివక్ష కొనసాగుతోందని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. మండలంలోని ఎం వెంకటాయపాలెంలో జరిగిన పాలేరు డివిజన్ ఐద్వా మహాసభలో ఆమె మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యంగా మారాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. బుగ్గవీటి సరళ, బి.పద్మ, రజిత, ప్రభావతి, సుగుణమ్మ, హైమావతి, అమరావతి, గాయత్రి, మంగతాయారు, సరస్వతి, రమణ పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు



ఉపాధ్యాయులకు సన్మానం

ఖమ్మం సహకారనగర్: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లో అంతర్జాతీయ బెస్ట్ గురు పురస్కారం-2025ను పలువురు ఉపాధ్యాయులు అందుకున్నారు. ముదిగొండ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు అవధానుల మురళీకృష్ణ, కల్లూరు మండలం పేరువంచ ఎస్ఏ మ్యాథ్స్ ఉపాధ్యాయుడు ఎండి.మౌలానా, కామంచికల్ జెడ్పీహెచ్ఎస్ క్రాఫ్ట్ టీచర్ జి.రఘుకుమార్‌లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. ఈ మేరకు అవార్డు అందుకున్న వారిని పీపుల్స్ హెల్పింగ్ హ్యాండ్స్, ట్రస్ట్, కవులు, కళాకారులు, రచయితల సంఘం వేదిక అధ్యక్షులు గంగారపు మల్లేశం, ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, టి.అంజయ్య, సుమలత తదితరులు సన్మానించారు.

పశువైద్యం.. బహుదూరం..!

- నిరుపయోగంగా టేకులపల్లి పశువైద్యశాల
- రూ.7.30 లక్షలతో నిర్మాణం
- తాళం వేయడంతో ఇతర ప్రాంతాలకు ..
- అవస్థలు పడుతున్న పెంపకందారులు



ప్రత్యేక క్యాంప్‌లో వైద్యం అందిస్తున్న సిబ్బంది (ఫైల్)



తాళం వేసి ఉన్న టేకులపల్లి గోపాలమిత్ర సెంటర్ భవనం

ఖమ్మంఅర్బన్: మూగజీవాలకు సమీపంలోనే వైద్యం అందించాలనే ఉద్దేశంతో నాటి ప్రభుత్వం 2018లో నగరంలోని ఏడో డివిజన్ టేకులపల్లిలో రూ.7.30 లక్షల వ్యయంతో గోపాలమిత్ర భవనం నిర్మించారు. అయితే పశువైద్యం ప్రారంభించి కొన్ని నెలలపాటు అడపాదడపా సేవలు అందించారు. ఆ తర్వాత నుంచి ఎటువంటి వైద్యం అందకపోవడంతో అటు పశువులతో పాటు పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఈ భవనానికి తాళాలు వేసి నిరుపయోగంగా మారింది.

సుదూరంలో ఆస్పత్రులు..

ఇక్కడ భవనం ఉన్నా పశువైద్యం అందకపోవడంతో టేకులపల్లి, ఖానాపురం, యూపీహెచ్ కాలనీ పరిధిలోని గ్రామాల ప్రజలు తమ పశువులు, గొర్రెలను సుదూరంగా ఉన్న రాపర్తినగర్ లేదా బల్లేపల్లి పశువైద్యశాలలకు తీసుకెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. రోజూ రద్దీగా ఉండే బైపాస్ రోడ్డుపై మూగజీవాలను తీసుకెళ్లడం కష్టతరంగా మారిందని చెబుతున్నారు. ఈ పరిధిలోనే సుమారు గోశాలలో 300పైగా ఆవులు, మొత్తం వెయ్యికి పైగా పాడి గేదెలు, గోవులు, 1,500 పైగా గొర్రెలు, 400 మేకలు, 1,200 కోళ్లు ఉన్నాయి. ఇక్కడ ఎప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండడంలేదని, రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన గోపాలమిత్ర భవనం వాడుకలో లేకపోవడంతో పెంపకం భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని నిరంతరాయంగా వైద్యం, మందులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం..

ఖానాపురం, టేకులపల్లి, తదితర ప్రాంతాల్లో పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాం. ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నాం. ప్రస్తుతం టీకాల కార్యక్రమం కొనసాగిస్తున్నాం.

\- సత్యనారాయణ, బల్లేపల్లి అసిస్టెంట్ పశువైద్యాధికారి

ఇబ్బందిగా ఉంది..



పశు వైద్యం కోసం భవనం ఉన్నా ఉపయోగంలో లేకపోవడంతో వైద్యం కోసం దూరంగా ఉన్న ఆస్పత్రికి గొర్రెలు, మేకలను తీసుకెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది. ఉన్న భవనంలోనే అన్ని రకాల మందులు, డాక్టర్‌ను అందుబాటులో ఉంచితే బాగుంటుంది.

\- డి.శ్రీను గొర్రెలు, మేకల పెంపకందారుడు

చర్యలు తీసుకోవాలి..



మూగజీవాలకు వారంలో కనీసం రెండు రోజులు గోపాల మిత్ర సెంటర్‌కు వచ్చి వైద్యం అందించాలి. వైద్యశాల లేకపోయినా ఈవిధంగా వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలి. దీనిపై ఉన్నతాధికారులకు కలవనున్నాం.

\- దొంగల తిరుపతిరావు, సీపీఎం నాయకుడు

వైద్యం అందడం లేదు..



గోపాల మిత్ర సెంటర్‌లో మందులు, వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. దీంతో భవనం వృథాగానే ఉంటుంది. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని పశు వైద్యం అందుబాటులో తీసుకురావాలి.

\- దొంగల సత్యనారాయణ, కార్పొరేటర్, 7వ డివిజన్